క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గరిడేపల్లి : గరిడేపల్లిలోని 33/11కేవీ సబ్ స్టేషన్‌లో 8ఎంవీఏ పీటీఆర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నందున బుధవారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటలకు వరకు సబ్ స్టేషన్‌పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ రావిరాల నగేశ్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అంత రాయాన్ని వినియోగదారులు సహకరించాలని కోరారు.

దేవాలయాల్లో అన్నదానం

చిలుకూరు : బస్టాండ్ సెంటర్‌లోని వీరాంజ నేయ స్వామి, కాలువ ఒడ్డు అభయాంజనేయ స్వామి దేవాలయాల్లో శ్రావణ మాసం మంగళ వారం సందర్భంగా దాతల సహకారంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల యాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

నడిగూడెం : అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సొంపంగు రాధాకృష్ణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రత్నవరంలో నిర్వహించిన అంగన్‌వాడీ కార్యక ర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు సీఐటియులో చేరారు.

వట్టె జానయ్య ఆచూకీ తెలపాలి

హుజూర్‌నగర్: డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య ఆచూకీని తెలపాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు జి అం జయ్య యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. జానయ్యపై పెట్టిన కక్షపూరితంగా అక్రమ కేసులను వెంటనే ఎత్తి వేయాలని ఆయన పేర్కొన్నారు.

చేతిపంపు ప్రారంభం

మఠంపల్లి : మండలంలోని బాడవాతండాలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిధులతో ఏర్పాటు చేసిన మంచినీటి చేతిపంపును మంగళవారం సర్పంచ్ గోవింద్‌నాయక్, జెడ్పీటీసీ జగన్ నాయక్‌లు కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపం చాయతీలో మంచినీటి ఎద్దడి నివారణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలునాయక్, వార్డుసభ్యులు బుజ్జిసీతారాం, పార్వతీపాండు, మన్యా నాయక్, భాషా, లక్ష్మీ, బాలకృష్ణ, నాగేశ్వర రావు, శ్రీను, రమేష్, సైదా, నరసింహమూర్తి, తావూరియా, సక్రు, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి

భానుపురి (సూర్యాపేట) : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథ కాన్ని అమలు చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ డిమాండ్ చేశారు. జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కోరుతూ మంగళవారం సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఆర్డీఓ కార్యా లయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనం తరం కార్యాలయం ఎదుట ధర్నా చేసి అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ విద్యా ర్థులకు మధ్యాహ్న భోజనం పెడతామని 2016లో కేసీఆర్, అప్పటి విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరిలు హామీ ఇచ్చి అక్షయపాత్ర ఏజెన్సీలకు బాధ్యతలు అప్పగించినా నేటికీ అమలు చేయలేదన్నారు. కార్యక్రమంలో పీడీ ఎస్‌యూ జిల్లా నాయకుడు పుల్లూరి సింహాద్రి, డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, శ్రీకాంత్, బాలు, సలోమి, ఉమ, కావ్య, అశ్విత, శ్రావణి, హాసిని, షాహిన, హర్షత్, సిద్ధు, విగ్నేష్, నవ్య, హేమంత్, పరశురాం పాల్గొన్నారు.

ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అసంక్ర మిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్. కళ్యా ణ్ చక్రవర్తి కోరారు. మంగళవారం మండల వ్యాప్తంగా త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం పరిధిలోని ఉప కేంద్రాలను తనిఖీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ సంద ర్భంగా 30ఏళ్ల వయస్సు దాటిన ప్రతి ఒక్కరూ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని మహిళ లు ముఖ్యంగా నోరు, రొమ్ము, గర్భాశయ పరీక్షలు చేయించుకోవాలన్నారు. 137రకాల ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్ట ర్.లక్ష్మిప్రసన్న, డాక్టర్.హరినాథ్, రత్నమేరి, మహేష్, శైలజ, శ్రీదేవి, కిరణ్, పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం నాయకుల ముందస్తు అరెస్ట్

మునగాల : 'చలో ప్రగతిభవన్' ముట్టడికి కార్యక్రమానికి తరలివెళ్లకుండా మున్నూరు కాపు సంఘం నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు మంగళవారం తరలిం చారు. అనంతరం సొంత పూచికత్తు మీద విడు దల చేశారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు తాటికొండ సురేష్ మాట్లా డుతూ ఆత్మగౌరవ మహాసభకు తరలివెళ్లకుం డా ముందస్తు అరెస్ట్ చేయడం అప్రజాస్వామిక మన్నారు. అరెస్ట్ అయిన వారిలో తాటికొండ సురేష్, నాగేశ్వరరావు, మాధవరావు, విజయ్, కుందూరు కాళేశ్వరరావు ఉన్నారు.

ఆయకట్టులో ఎండుతున్న పొలాలు

- సాగర్ ఎడమ కాల్వ నీటి కోసం రైతుల ఎదురుచూపులు
- నీటిని విడుదల చేయాలని రైతుల డిమాండ్
- అధికార పార్టీ ఎమ్మెల్యేలపై ఒత్తిడికి రైతాంగం సమాయత్తం


మునగాల శివారులో సాగునీరు అందక ఎండిపోతున్న వరిపొలం


మునగాల వద్ద చుక్కనీరు లేక వెలవెలబోతున్న ఎడమకాలువ

మునగాల : ప్రస్తుత వానాకాలం సీజన్‌లో సాగర్ ఆయకట్టు పరిధిలోని ఎడమకాల్వ కింద సాగు నీరందక వరి పొలాలు ఎండిపోతున్నాయి. ఎడమ కాల్వకు సాగునీరు విడుదల చేయకపోయినప్పటికీ రైతాంగం 30శాతం భూములను బావులు, బోర్లకిం ద సాగు చేశారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు అనుకూలించకపోవడంతో భూగర్భ జలవనరులు గణనీయంగా పడిపోవడంతో తగ్గిపోవడంతో సాగు చేసిన పొలాలకు పూర్తిస్థాయిలో నీరు అందక ఎండి పోయే దశకు చేరుకున్నాయి. లక్షలు వెచ్చించి బోర్లు, బావులు ఏర్పాటు చేసుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందని రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తుంది. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సాగుచేసిన పైర్లు తమ కళ్లమందే ఎండిపోతుండడంతో రైతులు కన్నీరుము న్నీరవుతున్నారు. సాగర్ నీటి కోసం రైతులు పడి గాపులు కాస్తున్నారు.

సాగర్ ఆయకుట్టుపై ప్రభుత్వం నిర్లక్ష్యం..

సాగర్ ఆయకట్టు పరిధిలో నాగార్జునసాగర్, మిర్యా లగూడ, హుజుర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో అధికార పార్టీలకు చెందిన ఎమ్మెల్యే ఉన్నప్పటికీ సాగర్ నీటి విడుదలపై ప్రభుత్వంపై ఒత్తిడి తేకపో వడం విచారకరమని ప్రతిపక్ష పార్టీల నాయకులు, రైతు సంఘాల నాయకులు ధ్వజమెత్తుతున్నారు. సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకుపోయి తక్షణమే యుద్ధ ప్రాతిపదిక ఎడమకాల్వకు సాగునీటిని విడుదల చేయకపోతే వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీ పట్ల రైతాంగం తీవ్ర వ్యతిరేకత చూపే ప్రమాదం లేకపో లేదు. ఎడమకాలువ పరిధిలో వేలమంది రైతులు సాగునీరందక ఇబ్బందులు పడుతుంటే కనీసం ఒక్క ఎమ్మెల్యే కూడా నీటి విడుదలపై స్పష్టమైన ప్రకటన చేయకపోవడం ఆశ్చర్యకరమని రైతులు వాపోతున్నారు. ఎమ్మెల్యేలు ఎడమకాలువకు సాగునీటిని విడుదల చేసే విధంగా చర్యలు తీసు కోవాలని ఆయకట్టు రైతాంగం కోరుతుంది.

ఎమ్మెల్యేలు స్పందించాలి



సాగర్ ఆయకట్టు పరిధిలోని నాలుగు నియోజకవర్గాలకు చెం దిన అధికార పార్టీ ఎమ్మె ల్యేలు ఎడమకాలువకు సాగర్‌నీరు విడుదల చేసే విధంగా చర్యలు చేపట్టాలి. ఈ మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఒత్తిడి తీసుకు రావాలి. లేనిఖెడల రైతుసంఘం ఆధ్వర్యం లో ఆయకట్టు పరిధిలోని రైతులను సమీకరిం చి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతాం.

– బుర్రి శ్రీరాములు, రైతుసంఘం అధ్యక్షుడు

సాగునీరు విడుదల చేయాలి



ప్రస్తుత వానాకాలం సీజన్‌లో సాగర్ ఎడమ కాలువకు ప్రభుత్వం తక్ష ణమే సాగునీటిని విడు దల చేయాలి. లేనిపక్షం లో ప్రస్తుతం బోర్లు, బావుల ఆధారంగా సాగు చేసిన వేలాది ఎకరాలు ఎండిపోయి రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదముంది. ప్రభు త్వం స్పందించి సాగునీటిని విడుదల చేయాలి.

– దేవరం రామిరెడ్డి, రైతు, మునగాల

చెరువులు, కుంటలు నింపాలి



ప్రస్తుతం ఆయకట్టు పరిధిలో వర్షాభావ పరిస్థితులు అనుకూ లించకపోవడంతో భూగర్భ జల వనరుల నీటి మట్టం గణనీయంగా తగ్గిం ది. ఫలితంగా బోర్లు, బావులు ఇంకిపోయి సాగుచేసిన వరిపొలాలకు సాగునీరు అందక ఎండిపోతున్నాయి.

– సర్రా ఇంద్రశేఖర్‌రెడ్డి, టీఆర్ఎస్ రైతు విభాగం నాయకులు

రైతులకు అండగా బహుజన సమాజ్ పార్టీ


ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఎస్పీ నాయకులు

నేరేడుచర్ల : రైతులకు బహుజన సమాజ్ పార్టీ(బీ ఎస్పీ) అండగా ఉంటుందని ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్ కుమార్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభు త్వం పంట రుణాలను మాఫీ చేసినప్పటికీ బ్యాం కర్ల వడ్డీ కిందనే జమ చేసుకొని తిరిగి అప్పు చూపిం చడం అన్యాయమన్నారు. 2014నుంచి 2018ఏళ్లలో పు అప్పులు తీసుకున్న వారికి మాత్రమే రుణ మాఫీ ప్రకటించింది కానీ 2014 తరువాత రెన్యూవల్ చేయించుకున్నవారికి సంవత్సరానికి రూ.25వేల రుణమాఫీ చేస్తామని చెప్పి అమలు చేయలేదు న్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు జిలకర రామస్వామి, పట్టణ అధ్యక్షు లు సతీష్‌రెడ్డి, మండల అధ్యక్షులు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలి


మాట్లాడుతున్న జడ్జి ఎన్ శ్యాంసుందర్

కోదాడరూరల్ : రాజీయే రాజ మార్గమని, మెగా లోక్‌అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించు కోవాలని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్యాంసుందర్ అన్నారు. మంగళవారం కోదాడ కోర్టు హాల్‌లో వచ్చే నెల 9న నిర్వహించే మెగా లోక్ అదాలత్‌పై న్యాయవాదులు, పోలీసులతో నిర్వ హించిన సమావేశంలో ఆయ న మాట్లాడారు. సివిల్ కేసులతో పాటు రాజీపడదగిన క్రిమినల్, చెక్ బౌన్స్ పలు పెండింగ్ కేసులను సాధ్యమైనంత వరకు పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్జిలు భవ్య, సత్యనారాయణ, బార్‌అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీనివాస నాయుడు, ప్రధాన కార్యదర్శి శరత్‌బాబు, తమ్మినేని హనుమంతరావు, పాషా, రాజన్న ఉన్నారు.

అర్చకుల వేతనాల పెంపుపై హర్షం

నేరేడుచర్ల : రాష్ట్రంలో దూప, దీప, నైవేద్య అర్చకు లకు గౌరవవేతనాన్ని రూ.6వేల నుంచి రూ.10వేల వరకు పెంచుతూ జీఓ విడుదల చేయడంపై హర్ష నీయమని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నంబొట్ల ఫణికుమార శర్మ హర్షం వ్యక్తం చేశారు. అర్చకులకు గౌరవ వేతనాన్ని పెంచుతూ జీఓ చేయించినందుకు సీఎం కేసీఆర్, దేవదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

31న రాఖీ పండుగ

రాఖీ పండుగను ఈనెల 31వ తేదిన జరుపు కోవాలని తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ రాష్ట్ర వర్కిం గ్ ప్రెసిడెంట్ అన్నంబోట్ల ఫణికుమార్‌శర్మ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలి


మాట్లాడుతున్న సైదులు

మునగాల : సాగర్ ఎడమ కాల్వకు తక్షణమే యుద్ధ ప్రాతిపదికన సాగునీటిని విడుదల చేసి ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఎం కొక్కిరేణి గ్రామ శాఖ కార్యదర్శి నందిగా సైదులు కోరారు. మంగళ వారం ఆ గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం బోర్లు, బావుల క్రింద సాగు చేసిన వరిపొలాలు సాగునీరు అందక ఎండిపోయి బీటలు బారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధప్రాతిపదికన ఎడమకాలువకు నీటిని విడు దల చేయకపోతే సాగర్ సీఈ కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావే శంలో పార్టీ మండల కమిటీ సభ్యులు రేఖ లిం గయ్య, ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం, రైతు సంఘం కార్యదర్శి రావులపెంట వెంకన్న, వ్యవ సాయ కార్మికసంఘం ఉపాధ్యక్షులు సైదులు, శ్రీను ,సాయి, బిక్షం పాల్గొన్నారు.

సాగు నీరందించాలి

నడిగూడెం : ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో వారబంది పద్ధ తిలో సాగు నీరందించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రం సమీపాన సాగర్ కాల్వ వంతెనపై రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆయకట్టు గ్రామాల్లోని బావులు, బోర్లలో భూగర్భ జలాలు అడుగంటాయని, దీంతో పొలాలు ఎండిపోతున్నా యన్నారు. తక్షణమే సాగర్ నీటిని విడుదల చేయా లని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి బీరవల్లి సుధాకర్‌రెడ్డి, పందిరి శ్రీనివాసరెడ్డి, వందనపు మోహన్, వెంకన్న, శ్రీను, నర్సయ్య, వీరయ్య, పుల్లారావు, మాధవ్ పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎంఈఓ, హెచ్‌ఎంలు


భీల్యానాయక్‌తండాలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ జగన్‌నాయక్

మఠంపల్లి : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని జెడ్పీటీసీ జగన్‌నాయక్ కోరారు. మం గళవారం ఆయన మండలంలోని భీల్యానాయక్ తండా జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులకు జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని తన సొంత ఖర్చులు రూ.10వేలతో తల్లిదండ్రులు బానోతు సోనీ చాంప్లానాయక్‌ల జ్ఞాపకార్థం క్రీడా దుస్తులు అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థు లు ప్రదర్శించిన క్రీడా విన్యాసాలు విశేషంగా అల రించాయి. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాలునాయక్, హెచ్‌ఎం రామిశెట్టి వేణుగోపాల్, గ్రామపెద్దలు శ్రీను, రాము, నాగేంద్ర, ఉపాధ్యా యులు బూర శారద, దేవనబోయిన నర్మద, కొప్పుల బ్రహ్మారెడ్డి, పీఈటీ గుమ్మిత ఉపేందర్‌రెడ్డి, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలూ ముఖ్యమే

హుజూర్‌నగర్ : విద్యార్థులకు చదువుతోపాటు క్రీడ లూ ముఖ్యమే అని ఎంఈఓ సైదానాయక్ అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని జిల్లాప రిషత్ బాలికలు ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలు జ్యోతి వెలిగించి ప్రారం భించారు. నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా ధ్యాన్ చంద్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మం డల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని డివిజన్ స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. అనంతరం బాలకల ఖో ఖో, కబడ్డీ పోటీ లు నిర్వహించారు. బుధవారం బాలుర ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తా మని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు అబ్దుల్ లతీఫ్, రాధాదుర్గ, పీడీ రేణుక, పీఈటీలు సీతారాంరెడ్డి, సునిల్, బ్రహ్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, కృ ష్ణ, అనిల్, నాగు, మల్లీశ్వరి, విజయ్, ఉపాధ్యాయు లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ ముందుండాలి

హుజూర్‌నగర్ : విద్యార్థులు క్రీడల్లోనూ ముందుం డాలని ఎండీఆర్ హై స్కూల్ కరస్పాండెంట్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆ స్కూల్లో జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకున్నారు. కార్య క్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గౌడ్‌లకు ప్రతి జిల్లాకు ఒక ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి


మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబుగౌడ్

హుజూర్‌నగర్ : తెలంగాణలో ఇరవైఐదు శాతం ఉన్న గౌడ సామాజిక వర్గానికి వచ్చే అసెంబ్లీ ఎన్నిక ల్లో ప్రతి జిల్లాకు ఒక ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు రాంబాబుగౌడ్ అన్నారు. మంగళ వారం హుజూర్ నగర్‌లోని టౌన్‌హాల్‌లో ఆ సం ఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఎన్నికల్లో టికెట్ల విష యంలో గౌడ్‌లకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈసారి ప్రతి జిల్లా నుంచి ఒకరికి టికెట్ ఇవ్వాలని అన్ని రాజకీయపార్టీలను కోరారు. టికెట్ ఇవ్వక పోతే ప్రతి నియోజకవర్గం నుండి గౌడును పోటీకి పెట్టి గెలిపించుకుంటామన్నారు. గౌడులకు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ప్రత్యేక రిజర్వేషన్ ఏర్పాటు, దళిత బంధు లాగానే గౌడ బంధు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసం ఘ నాయకులు జె శ్రీనివాస్ గౌడ్, టి వెంకన్న, వై కిరణ్, జి అర్జున్, వి నాగరాజు, వి రామకృష్ణ, మధు, మల్లయ్య, శ్రీను, ఉదయ్, వెంకట్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కు తీర్చుకున్న బీఆర్ఎస్ నాయకులు

చిలుకూరు : కోదాడ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బొల్లం మల్లయ్య యాదవ్‌ను ప్రకటిం చిన సందర్భంగా మంగళవారం అ పార్టీ నాయకు లు స్థానిక దేవాయాలయ వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో ఎంపీటీసీ బెల్లంకొండ రమణ నాగయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు, సొసైటీ, దేవాలయం, గ్రం థాలయం కమిటీ చైర్మన్లు అలసకాని జనార్దన్, దొడ్డా శ్రీను, అంబాల వెంకటి, నాయకులు షేక్ పాషా, నర్సయ్య, చేపూరి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి సన్మానం


హుజూర్‌నగర్ : క్రీడాకారుడు రవీందర్‌రెడ్డిని సన్మానిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

హుజూర్‌నగర్ : హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ జయం తిని పురసస్కరించుకుని నిర్వహించిన క్రీడా దినోత్సవంలో హుజూర్‌నగర్‌కు చెందిన కబడ్డీ జాతీయ క్రీడాకారుడు దేవరం రవీందర్ రెడ్డిని మంగళవారం మంత్రి జగదీశ్‌రెడ్డి శాలువాతో సన్మా నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంక ట్రావ్, అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఒకే వేదికపై తల్లీ కూతుళ్లకు సన్మానం

నడిగూడెం : మునగాల మండలం కలకోవ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న సునీత, తన కూతురు చిత్తలూరి ప్రశం సారాజ్‌లను జాతీయ క్రీడా దినోత్సవం సందర్భం గా ఒకే వేదికపై రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి మంగళవారం సన్మానించారు. సునీత జాతీయ కబడ్డీ క్రీడాకారిణి కాగా తన కూతురు ప్రశంసారాజ్ నేషనల్ అథ్లెటిక్స్‌లో రాణిస్తోంది. దీంతో ఒకే వేదికపై తల్లికూతుళ్లను సన్మానించడంపై సునీత ఆనందం వ్యక్తం చేశారు.

అక్రమార్కులను అరికట్టడం సాధ్యం కాలేదా..?


మాట్లాడుతున్న ధర్మార్జున్

భానుపురి : అక్రమార్కుల నార తీస్తానని ప్రగల్భా లు పలుకుతున్న మంత్రి జగదీష్ రెడ్డికి ఇన్నాళ్లు సాధ్యం కాలేదా అని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ధర్మా ర్జున్ ప్రశ్నించారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ సమ న్వయ కమిటీ సమావేశం అనంతరం ఆయన మాట్లాడారు. జగదీష్ రెడ్డికి నిజాయితీ ఉంటే కుడ కుడ గుట్టల చుట్టూ అన్యాక్రాంతమైన సర్కారు భూమిని స్వాధీనం చేసుకోవాలన్నారు. ఈ సమా వేశంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు గట్ల రమా శంకర్, జిల్లా అధ్యక్షుడు మాంద్ర మల్లయ్యయాదవ్, యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారబోయిన కిరణ్, నాయకులు కుంచం చంద్ర కాంత్, వీరే ష్‌నాయక్, బొమ్మగాని వినయ్ గౌడ్, సుమన్ నాయక్, వల్కి రాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టీల్ గ్లాసుల పంపిణీ

మోతె : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మంగ ళవారం లయన్స్‌క్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యం లో కందిబండ దమోదర్ జ్ఞాపకార్థం స్టీల్ గ్లాసులను మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు కందిబండ గోపి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఇండ్ల ధనమూర్తి, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు రామనర్సయ్య, తిర్మల రెడ్డి, ఉపాధ్యాయులలు పాల్గొన్నారు.

గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

నేరేడుచర్ల : గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ కృషి చేస్తుం దని ఆ సంఘం మండల అధ్యక్షులు చల్లా ప్రభాక ర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని బీసీ గురుకుల పాఠశాల లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయేన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటప్పయ్య, వెంకన్న, ఓం ప్రకాశ్, రాములు, ఉపేందర్, అయోధ్య, సోమయ్య, మేరీసాగర్, రజని, పీఆర్‌టీయూ నాయకులు దిప్లానాయక్, ప్రసాద్, వెంకన్న, సైదు లు, నాగయ్య పాల్గొన్నారు.


సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న చల్లా ప్రభాకర్‌రెడ్డి

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



రాంమూర్తి, ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

నేరేడుచర్ల : దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా తెలుగు భాషోద్యమకర్త గిడుగు రాంమ్మూర్తి, క్రీడా స్ఫూర్తిదాత ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల హెచ్‌ఎం బట్టు మధు మాట్లా డారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి, విజయ్‌కుమార్, యాదగిరి, కోటిరెడ్డి, వెంకటకృష్ణ తదితరులున్నారు.

ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

కోదాడ : మున్సిపాలిటీలో పని చేస్తున్న ఔట్‌సోర్సిం గ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ మంగళవారం మున్సిపాలిటీ కార్మికులు కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కు వినతిపత్రం అందించారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు ఔట్ సోర్సింగ్ కార్మికులను వెంటనే రెగ్యులరైజ్ చేయా లని వారు ఆ వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్ర మంలో నాగేశ్వరరావు, కుడుముల గోపి, ధనమ్మ, లింగయ్య, వెంకటేశ్వర్లు, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి : ఎమ్మెల్యే

విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ కోరారు. మంగళవారం ఎస్ఆర్ఎం పాఠశాల విద్యార్థులు ఆయనను క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై ఆయన విద్యార్థు లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆయనకు ముందస్తుగా రాఖీలు కట్టారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం


కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దివ్యాంగులు

గరిడేపల్లి : దివ్యాంగుల పింఛన్లను రూ.3016 నుం చి రూ.4016 పెంచినందుకు హర్షిస్తూ గరిడేపల్లి మండలంలోని కల్మలచెరువులో వారు ముఖ్యమం త్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ దివ్యాం గులకు పింఛన్లు పెంచి హక్కున చేర్చుకున్న కేసీఆర్‌కు తాము రుణపడి ఉన్నామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు దివ్యాంగులందరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో సత్యనారాయణరెడ్డి, గోవర్ధన్, చంద్రయ్య, శ్రీను, లక్ష్మయ్య, హుస్సేన్, సత్యనారాయణ, వెంక ట్‌నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, సైదులు, సీతారాం రెడ్డి, నగేష్, అనిల్, భాస్కర్, మహేష్, శ్రీను, వెంక టర్‌రెడ్డి, నారాయణ, వెంకటేశ్వర్లు, పిచ్చయ్య, లక్ష్మయ్య, వెంకన్న, రాంబాబు, రాములు, దివ్యాంగుల సంఘం అధ్యక్షులు నాగరాజు, భద్రయ్యాచారి, పుల్లయ్య, సత్యం, వీరమ్మ, ప్రమీల, ఇందు, సోమయ్య, సైదులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు నెరవేర్చిన తర్వాతే ఓట్లు అడగాలి


హుజూర్‌నగర్ : డీఏఓ నారాయణకు వినతిపత్రం అందజేస్తున్న టీడీపీ నాయకులు

హుజూర్‌నగర్ : సీఎం కేసీఆర్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాత ప్రజలను ఓట్లు అడ గాలని టీడీపీ నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట టీడీపీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనతరం ఆ కార్యాలయ డీఏఓ నారాయణకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిప త్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాలడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకు లు కె వెంకటేశ్వర్లు గౌడ్ , ఎం సైదులు, నాగు నాయక్, కె నాగయ్య, జి వెంకటేశ్వర్లు, సీహెచ్ నాగ రాజు, కె కనకరత్నం, టి గోపి, మేకల రామారావు, మాజీ ఎంపీపీ ఆళ్ల భాగ్యమ్మ, బాలాజీ, గోవింద రావు, రాములు పాల్గొన్నారు.

నడిగూడెం : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సం క్షేమ పథకాలు అర్హులకు మంజూరు చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తహ సీల్దారు కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నా లో ఆయన మాట్లాడారు. అనంతరం తహసీల్దారు టి.నాగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు బోరుగడ్డ థామస్, నాయకులు వివిఎన్.గౌడ్, దేవ రంగుల వీరన్న, పిచ్చయ్య, యల్లయ్య, కాసాని వీర బాబు, మామిడి వెంకన్న, పాల్గొన్నారు.

కోదాడరూరల్ : ప్రజా సమస్యలను పరిష్కరించ డంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీడీపీ నియోకవర్గ ఇన్‌చార్జ్ ఓరుగంటి ప్రభాకరవిమర్శిం చారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతు తహ సీల్దార్ కార్యాయలంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కృష్ణారావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సూర్యం, శ్రీమన్నారాయణ, సురేష్, మురళీ, ఉన్నారు.